
ఈనాడు
ఖైరతాబాద్
• ఖైరతాబాద్ • జూబ్లీహిల్స్

సంఘ సేవకుడు విజయ్‌కుమార్ మృతి





సాక్షి

కేబీఆర్ నేచర్ పార్కు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయ్‌కుమార్ మృతి

(ఫైల్)

బంజారాహిల్స్: బంజారాహిల్స్‌లోని కేబీఆర్ నేచర్‌పార్కు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అరిగెపూడి విజయ్‌కుమార్ (74) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. జూబ్లీహిల్స్ రోడ్ నెం 10లో నివాసం ఉండే విజయ్‌కుమార్ సతీమణి కృష్ణవేణి నాలుగు నెలల క్రితమే అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా పలువురు వాకర్లు విజయ్‌కుమార్ నివాసానికి చేరుకొని ఆయన పార్థివదేహానికి నివాళులు అర్పించారు. విజయ్‌కుమార్ ఎన్నో సంవత్సరాలుగా వాకర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై వివిధ విభాగాల అధికారులతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు పరిష్కరించేవాడని వాకర్లు తెలిపారు. విజయ్‌కుమార్ లయన్స్ క్లబ్ గవర్నర్‌గా, సభ్యుడిగా సైతం ఎన్నో సేవా కార్యక్రమాలు

# Honoring the Life and Legacy of Lion Dr. Arigapudi Vijay Kumar





ఈనాడు
హైదరాబాద్
HMDA
5
శుక్రవారం నవంబరు 29, 2024

అంత్యక్రియలు

Ln. Dr. అరిగపూడి విజయ కుమార్

KBR Park Walker Association Ex President

**"It is with deep sorrow that we mourn the loss of Lion Dr. Arigapudi Vijay Kumar, a visionary leader, dedicated philanthropist, and compassionate soul whose life was devoted to serving others."**

Big TV Live




## Arigapudi Vijay Kumar: టాలీవుడ్‌లో విషాదం.. ప్రముఖ నటుడి కన్నుమూత

17hr · 12 shares

Arigapudi Vijay Kumar: తెలుగు సినీ పరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ నటుడు, సమర్పకుడు, నిర్మాత, సోషల్ వర్కర్ అయిన ఆరిగపూడి విజయ్ కుమార్ (Arigapudi Vijay Kumar) హఠాత్తుగా కన్నుమూశారు.

ఏవీకే ఫిల్మ్స్‌ను స్థాపించిన విజయ్ కుమార్.. ఇటీవల గుండెపోటుతో మరణించారు. ఆయన ఏవీకే ఫిల్మ్స్ సంస్థ ద్వారా 'ఓ తండ్రి తీర్పు' అనే సినిమాను ప్రజెంట్ చేశారు. ఇటీవల షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి చేసుకున్న ఈ సినిమా.. ఫస్ట్ కాపీ సిద్ధమయ్యింది. ఇదే సమయంలో ఆయన మరణం తీరని లోటు అని ఇండస్ట్రీ నిపుణులు అంటున్నారు. ఈ విషయం తెలిసిన పలువురు తెలుగు సినీ సెలబ్రిటీలు ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు.

### అనారోగ్య సమస్యలు

ఆరిగపూడి విజయ్ కుమార్‌ను చాలామంది లయన్ డాక్టర్ ఆరిగపూడి విజయ్ కుమార్ అని ప్రేమగా పిలుస్తుంటారు. ఈయన నవంబర్ 26 రాత్రి గుండెపోటుతో మరణించారు. అంతే కాకుండా గత కొన్నాళ్లుగా ఆయన పలు ఆరోగ్య సమస్యలతో కూడా బాధపడుతున్నట్టు సన్నిహితులు చెప్తున్నారు. ఇక సోషల్ వర్కర్‌గా గుర్తింపు తెచ్చుకొని, ఎంతోమందికి ఎన్నో విధాలుగా సహాయం చేసిన ఆయన.. అనారోగ్య సమస్యలను సైతం పట్టించుకోకుండా సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉన్నారు. వాటిని మాత్రం ఎప్పుడూ పక్కన పెట్టలేదని సన్నిహితులు గర్వంగా తెలిపారు. సహాయం కోసం ఎవ్వరు వచ్చినా లేదనకుండా సాయం చేయడం ఆయన గొప్ప మనసుకు నిదర్శనమని అన్నారు.

Also Read:

నాటి ఇబ్బందులను మళ్లీ గుర్తు చేసుకుని ఎమోషనల్ సామ్.. అంత కష్టపడిందా..?

### భార్య మృతితో డిప్రెషన్

కొన్నాళ్ల క్రితమే ఆరిగపూడి విజయ్ కుమార్ భార్య ఆరిగపూడి కృష్ణకుమారి మరణించారు. అప్పటినుండి ఆయన మరింత కృంగిపోయారని, ఆమె లేని లోటు భరించకపోయారని కుటుంబ సభ్యులు చెప్తున్నారు. ముందు నుండే ఆయనకు అనారోగ్య సమస్యలు ఉన్నా భార్య మరణించిన తర్వాత ఆ సమస్యలు మరింత పెరిగిపోవడంతోనే ఆయనకు గుండెపోటు వచ్చి ఉంటుందని భావిస్తున్నారు. లయన్ శ్రీరామ్ దత్తి నిర్మాతగా తెరకెక్కిన 'ఓ తండ్రి తీర్పు' సినిమాను ఆరిగపూడి విజయ్ కుమార్ ప్రజెంట్ చేశారు. ఇది ఒక సోషల్ డ్రామా మూవీ. ఆ సినిమా ఆయన సమాజాని లాంటిది అని విజయ్ కుమార్ పదేపదే చెప్పేవారని కు సభ్యులు గుర్తుచేసుకుంటున్నారు.

### చివరి సినిమా

'ఓ తండ్రి తీర్పు' మూవీని ఆరిగపూడి విజయ్ కుమార్ ప్రజె చేయడం మాత్రమే కాకుండా అందులో ఆయన కీలక పాత్ర పోషించారు. కానీ ఇదే ఆయన ఆఖరి చిత్రం అవుతుందని ఊహించలేదు. ఆయన మరణ వార్త తెలిసి ఆయన నుండి సా పొందిన ఎంతోమంది బాధపడుతూ విజయ్ కుమార్ ఆత్మకు శా చేకూరాలని కోరుకుంటున్నారు. బుల్లితెర రచయిత రాజేంద్ర రా కాంచనపల్లి సైతం ఆరిగపూడి విజయ్ కుమార్ మరణవార్త తెలిసి కన్నీటి పర్యంతమయ్యారు. ఏపీఎన్ ఫౌండేషన్ ఛైర్మన్ లయన్ శ్రీరామ్ దత్తి కూడా విజయ్ కుమార్ మృతికి నివాళులు అర్పించార శనివారం ఆయన అంత్యక్రియలు జరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

---

సాక్షి

WWW.SAKSHI.COM

₹ 5.50

## ఆరిగపూడి విజయకుమార్ మృతి



ప్రముఖ సంఘ సేవకుడు, నటుడు, డా. ఆరిగపూడి విజయకుమార్ మంగళవారం రాత్రి గుండె పోటుతో అకాల మరణం చెందారు. కొద్ది కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారాయన. ఇటీవల ఆయన శ్రీమతి కృష్ణ కుమారి మృతి చెందారు. ఆమె లేని లోటును

---

**Dr. Vijay Kumar's actions spoke volumes about his commitment to social upliftment, community welfare, and cultural preservation. From supporting education, healthcare, and the arts to empowering the underprivileged, his philanthropic efforts profoundly impacted countless lives.**
**A visionary leader and humanitarian, he championed empathy, integrity, and inclusivity, leaving a lasting legacy through initiatives like the installation of Bharat Ratna portraits at Tyagaraya Gana Sabha and various social welfare projects.**
**We honor his extraordinary legacy of dedication, humility, and giving. May his spirit of service continue to inspire us all, and may we strive to carry forward his noble mission.**

---

ప్రజాసాక్షి

9

## సమాజ సేవకుడు అరిగెపూడి విజయకుమార్ మృతి తీరని లోటు

### మహా కవయిత్రి మొల్ల సాహితీ పీఠం నివాళి

బద్వేలు, నవంబర్ 28: ప్రజా సాక్షి ప్రతినిధి

సమాజ సేవలో నిత్యం తరించిన లయన్ డాక్టర్ అరిగె పూడి విజయ్ కుమార్ మృతి తీరని లోటని భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత, మహా కవయిత్రి మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి టీవీ మనోజ్ కుమార్ నివాళులర్పించారు. బుధవారం విజయకుమార్ హైదరాబాదులోని తన నివాసంలో గుండెపోటుతో మరణించడం ఎంతోమంది హృదయాలను కలిచి వేసిందని పేర్కొన్నారు. విజయ్ కుమార్ ,కడప కళాక్షేత్రంలో 2019 డిసెంబర్ 15వ తేదీన నిర్వహించిన మొల్ల సాహితీ సాంస్కృతిక కళా మహోత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని అమూల్యమైన సందేశమిచ్చి, అభినవ ఆంధ్రభోజ పురస్కారం స్వీకరించారని గుర్తు చేసుకున్నారు. అరిగెపూడి ఫౌండేషన్, ఎన్టీవీ నెట్వర్క్ వ్యవస్థాపకునిగా, నవ్యాంధ్ర రచయితల సంఘం గౌరవ సలహాదారుగా 100 కోట్లు సమాజసేవకు దానం చేసిన మహోదాత అని ప్రశంసించారు. వెనుకబడిన ప్రాంతాలలో 17 పాఠశాలలు, రెండు వైద్యశాలల నిర్మాతగా తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం పొందారన్నారు. ఆయన చేసిన సాహిత్య కళా సేవ అని తర సాధ్యమని కొనియాడారు. విజయ్ కుమార్ ఆత్మశాంతికి మౌనం పాటించి ,ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి



తెలియజేశారు. విజయ్ కుమార్ ఇటీవల తన భార్య మరణించడంతో మిక్కిలి ఆందోళనకు గురయ్యారన్నారు. విజయ్ కుమార్కు ముగ్గురు ముగ్గురు కుమారులు,కుమార్తె విదేశాలలో ఉన్నారన్నారు.